మహిళల కుంకుమార్చన

కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

కుంటాల, మార్చి 5 : ఓలాలోని విఠలేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా రెండోరోజైన మంగళవారం వేద పండితుడు భగవాన్ జోషి ఆధ్వర్యంలో వేద పఠనం, కర్మణా పున్యాహవచనం, మండపారాధన, హోమం, చండీ హోమం హారతి, మంత్రపుష్పం నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై, కుంకుమార్చన చేశారు. అనంతరం అన్నదానం చేశారు. నిర్వాహకులు గందె పరివారం, గ్రామస్తులు పాల్గొన్నారు.

రజకులకు చేయూతనందించాలి

నిర్మల్ టౌన్, మార్చి 5 : జిల్లాలో కులవృత్తినే నమ్ముకున్న రజకులకు ప్రభుత్వం ద్వారా ఆర్థిక చేయూతనందించేలా చూడాలని ఆ సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ సుంకెట పోశెట్టి ఆధ్వర్యంలో మంగళవారం డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావుకు వినతిపత్రం అందించారు. జిల్లాలో ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యతనివ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు గంగాధర్, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుల సంక్షేమానికి మంత్రి హామీ

నిర్మల్ టౌన్, మార్చి 5 : రాష్ట్రంలో గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ హామీ నిచ్చినట్లు తెలంగాణ గౌడ జన హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు అమరవేణి నర్సాగౌడ్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రిని కలిసి, గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాములుగౌడ్, సురేశ్‌గౌడ్, బాలేశంగౌడ్, నర్సాగౌడ్, సంజీవ్‌గౌడ్, రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఐక్యతతోనే హక్కుల సాధన

- మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవయ్య



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య

నిర్మల్ అర్బన్, మార్చి 5 : ఐకమత్యంతోనే హక్కులను సాధించుకోవచ్చని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని విశ్రాంత భవనంలో మంగళవారం మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పొరేషన్ సాధన కోసం అన్ని జిల్లాల్లో పర్యటిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, భవనం కోసం రూ.5 కోట్లు మంజూరు చేయాలని, నామినేటెడ్ పోస్టుల్లో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసీ లింగన్న, అయ్యన్నగారి భూమయ్య, ధర్మాజీ రాజేందర్ పాల్గొన్నారు.

పగుళ్లు తేలి ప్రమాదకరంగా మారిన రాజాపూర్ తాండా-సూర్యాపూర్ మధ్య బ్రిడ్జి

ప్రమాదపుటంచున ప్రయాణం..

కుంటాల, మార్చి 5 : సూర్యాపూర్, రాజాపూర్ తండాలోని రైతులు పంటపొలాలకు వెళ్లేందుకు గతంలో నిర్మించిన వంతెన ప్రమాదకరంగా మారింది. పగుళ్లు ఏర్పడడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. గ్రామీణ రహదారుల నిర్మాణ పథకం కింద రాజాపూర్ తండా-సూర్యాపూర్ వరకు 1.6 కిలో మీటర్ల ఫార్మేషన్, గ్రావెలింగ్ రోడ్డును నిర్మించారు. ఈ గ్రామాల మధ్య కూడా వంతెన ప్రారంభించారు. కాగా, గత వర్షాకాలంలో భారీ వర్షాలు, వరదలకు ఈ వంతెన దెబ్బతిన్నది. కాంట్రాక్టర్ తాత్కాలిక మరమ్మతులు చేయించారు. కానీ, ఒడ్డు కోతకు గురవడంతో వంతెన ఉపరితలంపై పగుళ్లు ఏర్పడ్డాయి. ప్రభుత్వం తక్షణమే మరమ్మతులు చేయించాలని ఇరు గ్రామాల రైతులు కోరుతున్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో సామర్థ్యాలు పెంపు

- కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

నిర్మల్ అర్బన్, మార్చి 5 : వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల నైపుణ్య సామర్థ్యాలు పెరుగుతాయని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. 'బేటీ బచావో.. బేటీ పడావో'లో భాగంగా పట్టణంలోని బాలికల ప్రభుత్వ ఆశ్రమోన్నత పాఠశాలలో మంగళవారం జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ సంయుక్తంగా జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హాజరై, జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రతీ విద్యార్థి ప్రశ్నించడం నేర్చుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 300 మంది విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలు చేపట్టడం సంతోషకరమని పేర్కొన్నారు. అనంతరం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడారు. అంతకుముందు విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. డీఈవో రవీందర్ రెడ్డి, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అధికారి రమేశ్, డీటీడీవో అంబాజీ, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

మున్సిపల్ కార్యాలయం పరిశీలన..

నిర్మల్ అర్బన్, మార్చి 5 : మున్సిపల్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా పరిశీలించారు. కార్యాలయాల్లో ప్రతీ విభాగాన్ని పరిశీలించారు. ఉద్యోగుల పనితీరును, రెవెన్యూ సెక్షన్‌లో పన్నుల వసూలు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివిధ అవసరాల నిమిత్తం మున్సిపల్ కార్యాలయానికి వచ్చే పట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కమిషనర్‌ను సీవీఎన్ రాజును ఆదేశించారు. గడువులోపు 100 శాతం పన్నులువసూలు చేయాలని అధికారులకు సూచించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాన్ని పరిశీలించారు. ప్రజలందరీ దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు. మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ బడ్జెట్ రూ.4.80 కోట్లు

ఖానాపూర్, మార్చి 4 : ఖానాపూర్ మున్సిపాలిటీ 2024-25 ఆర్థిక సంవత్సర వార్షిక బడ్జెట్‌ను రూ.4.80 కోట్లుగా మంగళవారం ప్రవేశ పెట్టారు. చైర్మన్ రాజురా సత్యం అధ్యక్షతన జరిగిన ఈ బడ్జెట్ సమావేశానికి అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ హాజరయ్యారు. వైస్ చైర్మన్ కావలి సంతోష్‌తో పాటు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సర వార్షిక బడ్జెట్‌ను రూ.4.80 కోట్లు ప్రతిపాదించారు. ఈ సందర్భంగా చైర్మన్ సత్యం మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో గుర్తించిన పనులను దశలవారీగా మెరుగుపరచడం జరుగుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు చొరవతో పట్టణంలో అభివృద్ధి చురుగ్గా కొనసాగుతాయని వివరించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కౌన్సిలర్లు కృషి చేయాలన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలు, కౌన్సిలర్లు, అధికారులు సహకరించాలని కోరారు.

మాట్లాడుతున్న చైర్మన్ రాజురా సత్యం

అనంతరం పట్టణ శివారులోని గోదావరి వద్ద కొనసాగుతున్న శివరాత్రి ఏర్పాట్లను అదనపు కలెక్టర్ పరిశీలించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించాలని చైర్మన్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు విజయలక్ష్మి, నాయిని స్రవంతి, పరిమి లత, అఫ్రీన్ బేగం, కిశోర్ నాయక్, తొంటి శ్రీను, ఫౌజియాబేగం, కమిషనర్ మనోహర్, ఏఈ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన శాస్త్రంతోనే మానవ అభివృద్ధికి బాటలు

తానూర్, మార్చి 5 : మానవుడి మనుగడకు విజ్ఞాన శాస్త్రమే బాటలు వేస్తుందని విద్యాధికారి సుభాష్ అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం వాగ్దేవి పాఠశాల సైన్స్ ఫేర్ కార్యకరమాన్ని నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన నమూనాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యాధికారి సుభాష్ మాట్లాడుతూ.. శాస్త్ర సాంకేతిక రంగంలో చోటు చేసుకుంటున్న నూతన ఆవిష్కరణలను విద్యార్థులు ఎప్పటికప్పుడు ఆకలింపు చేసుకుంటూ ఉండాలని, అప్పుడే ఉన్నతంగా విద్యార్థులు రాణించగలుగుతారన్నారు. కొత్త ఆవిష్కరణలపై అవగాహన పెంచుకుంటే మంచి శాస్త్రవేత్తలుగా ఎదిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లోకం సందీప్, మాజీ సర్పంచ్ జాదవ్ మాధవ్‌రావుపటేల్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు హున్‌గుందే పుండ్లిక్, నాయకులు శివాజీరావ్‌పటేల్, సోమ్‌నాథ్ బండారే, భైంసా వేదం, సంస్కార్, వాగ్దేవి పాఠశాలల ప్రిన్సిపాళ్లు శ్రీనివాస్‌రెడ్డి, ప్రకాశ్, ఆరవింద్‌రెడ్డి, పాఠశాల డైరెక్టర్ ఆవినాశ్, విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శనలను పరిశీలిస్తున్న విద్యాధికారి

శివరాత్రి జాతర ఏర్పాట్ల పరిశీలన

దిలావర్‌పూర్, మార్చి 5 : మండలంలోని ప్రసిద్ధ దేవాలయమైన శ్రీ కాల్వ లక్ష్మీ నరసింహస్వామి, కదిలి పాపహరేశ్వర స్వామి ఆలయాల వద్ద శివరాత్రి జాతర ఏర్పాట్లు, బందోబస్తును మంగళవారం నిర్మల్ రూరల్ సీఐ బీ శ్రీనివాస్ ఇతర పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించారు. అంతకు ముందు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి ఆలయ పండితులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించి, శాలువాతో సన్మాంచారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. శివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని, అందకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని దేవదాయ శాఖ అధికారులకు సూచించారు. భక్తులు ట్రాఫిక్ నిబంధలను తప్పక పాటించాలన్నారు. ఆలయ సమీపంలో భక్తుల వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ స్థలం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పూజారం మహేశ్, దిలావర్‌పూర్ ఎస్ఐ సుమాంజలి, ఆలయ పండితులు పాల్గొన్నారు.

బహుజన మహాసభను జయప్రదం చేయండి

దస్తురాబాద్, మార్చి 5 : రాష్ట్ర ప్రథమ బహుజన మహాసభను జయప్రదం చేయాలని రాష్ట్ర బహుజన మహాసభ నాయకులు పస్పుల వెంకన్న కోరారు. ఈ నెల 10వ తేదీన సూర్యాపేటలోని పబ్లిక్ క్లబ్ ఫంక్షన్ హాల్ ఈ మహాసభను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతీ బహుజనుడు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

14న షాపులకు వేలం

నిర్మల్ టౌన్, మార్చి 5 : నిర్మల్ పట్టణంలోని ఎస్సీ కార్పొరేషన్‌కు సంబంధించిన వ్యాపార షాపులకు ఈ నెల 14న నిర్మల్‌లో వేలం నిర్వహించనున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ హన్మాండ్లు తెలిపారు. స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద ఉన్న 3, 5, 10 నంబర్ షాపులకు బహిరంగ వేలం ఉంటుందని పేర్కొన్నారు. వేలంలో పాల్గొనేవారు రూ.5 వేలు డీడీ తీయాలని తెలిపారు. ఉదయం 11:30 గంటలకు వేలం జరుగుతుందని పేర్కొన్నారు. షాపు పొందిన వారు అడ్వాన్స్‌గా రూ.30 వేలు చెల్లించాలలని, ఇతర వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

దొంగతనం కేసులో మహిళ రిమాండ్

నిర్మల్ అర్బన్, మార్చి 5 : దొంగతనం కేసులో మహిళను రిమాండ్‌కు తరలించినట్లు పట్టణ సీఐ అనిల్ తెలిపారు. వివరాల్లోకి వెళితే.. నిర్మల్ పట్టణంలోని సిద్ధాపూర్ కాలనీకి చెందిన లావణ్య, అక్టోబర్ 28న బందువుల ఇంటికి వెళ్లేందుకు బస్టాండ్‌కు చేరుకున్నది. ఒంటిపై ఉన్న నగలును తీసి, పర్సులో పెట్టి బ్యాగులో వేసుకున్నది. దాన్ని గమనించిన నిజామాబాద్ జిల్లా నందిపేటకు చెందిన జనగామ ఇంద్ర, ఆ పర్సును దొంగలించి, అక్కడి నుంచి ఉడాయించింది. పర్సుపోయినట్లు గ్రహించిన బాధితురాలు లావణ్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ కెమరాల ఆధారంగా నిందితురాలిని గుర్తించారు. ఈ క్రమంలో ఆమె నిర్మల్‌లో సంచరిస్తున్నట్లు తెలుసుకున్న పోలీసులు, సోమవారం రాత్రి స్థానిక బస్ డిపో వద్ద అరెస్ట్ చేశారు. బంగారం స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

దరఖాస్తు చేసుకోవాలి

నిర్మల్ టౌన్, మార్చి 5 : అంబేద్కర్ ఓవర్సీస్ పథకానికి అర్హులైన వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా బీసీ సంక్షేమాశాఖ అధికారి రాజేశ్వర్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విదేశాల్లో చదువుకుంటున్న వారికి ఈ పథకం ద్వారా ఆర్థిక చేయూత అందుతుందని పేర్కొన్నారు. అమెరికా, ఇంగ్లాండ్, స్విడ్జర్లాండ్, ఉత్తరకొరియా తదితర దేశాల్లో ఉన్నత చదువులు చదువుకునే ఎస్సీ విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. అర్హులైనవారు ఈ నెల 31వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

లాడ్జీల్లో తనిఖీలు

బాసర, మార్చి 5 : బాసర మండల కేంద్రంలోని లాడ్జీల్లో మంగళవారం పోలీసులు తనిఖీలు చేశారు. ఇందులో భాగంగా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ పట్టుబడ్డ వారితో పాటు లాడ్జి యజమానులపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

నేడు సైన్స్‌ల్యాబ్‌కు శంకుస్థాపన

లక్ష్మణచాంద, మార్చి 5 : లక్ష్మణచాంద ఉన్నత పాఠశాలలోని సైన్స్‌ల్యాబ్‌ను ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి బుధవారం ప్రారంభించనున్నట్లు మాజీ సర్పంచ్ సురకంటి ముత్యం రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు సైన్స్‌ల్యాబ్ ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

గృహజ్యోతి పథకం ప్రారంభం

కుంటాల, మార్చి 5 : మండలంలోని లింబా (కే) గ్రామంలో సోమవారం ఎంపీటీసీ సునంద-గిరీశ్ గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించారు. నాయకులు ఓ వినియోగదారుడికి జీరో బిల్లు అందించారు. ఆత్మ మాజీ చైర్మన్ అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆనంద్ రావు, అడ్వకేట్ నరేశ్, ముత్యం రెడ్డి, రాజన్న, రత్నాకర్, ట్రాన్స్‌కో లైన్‌మన్ గంగాధర్, ఆపరేటర్ గజ్జారాం తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

దస్తురాబాద్, మార్చి 5 : మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో తర్లపాడ్‌లోని స్వాములు ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకొని అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాజేశ్ పంతులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. తర్లపాడ్ నుంచి ఆలయానికి స్వాములు రావడం చాలా సంతోషమని, ప్రతి గ్రామంలో అధ్యాత్మికతను పెంపొందించాలని అర్చకులు పేర్కొన్నారు.

బీజేపీకే అధిక స్థానాలు

నిర్మల్ టౌన్, మార్చి 5 : పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అత్యధిక స్థానాలను గెలుచుకుంటుందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య అన్నారు. నిర్మల్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు. ఆదిలాబాద్‌లో మోదీ సభ విజయవంతమైందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అంజుకుమార్‌రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, అయ్యన్నగారి రాజేందర్, తోట సత్యనారాయణ, రచ్చ మల్లేశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311802-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

విద్యుత్ రంగంలో లైన్‌మన్లే కీలకం

లైన్‌మన్లను సన్మానిస్తున్న ఏడీఏ కేషెట్టి శ్రీనివాస్

దస్తురాబాద్, మార్చి 5 : విద్యుత్ రంగంలో లైన్‌మన్ల పాత్ర కీలకమని ఖానాపూర్ ఏడీఏ కేషెట్టి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాయలంలో మంగళవారం జాతీయ లైన్‌మన్ల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా లైన్‌మన్లు చరణ్‌దాస్, సదానందంను సిబ్బందితో కలిసి ఏడీఏ శ్రీనివాస్, సబ్ ఏఈ నాగరాజు సన్మానించారు. వినియోగదారులకు సేవలందించడం ప్రముఖ పాత్ర అని, క్రమ శిక్షణతో మెరుగైన సేవలు అందించాలని సూచించారు. హోదాను బట్టి కాకుండా పని తీరును బట్టి ఉద్యోగంలో విలువ పెరుగుతుందన్నారు. విద్యుత్ రంగంలో ఉద్యోగమంటే ఒక వరంమని పేర్కొన్నారు. విద్యుత్ రంగం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. విధుల్లో నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తగా తమ విధులు నిర్వర్తించాలని సిబ్బందికి సూచించారు. అంతకుముందు విధి నిర్వహణలో అమరులైన వారికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజినీర్ నాగరాజు, సిబ్బంది ప్రేమ్, రాజు, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణం.. కమనీయం

సోన్, మార్చి 5 : నిర్మల్ మండలం చిట్యాల్ గ్రామ సమీపంలోని స్వర్ణ నది పక్కన గల శ్రీ సంతానవర గోవింద స్వామి 14వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం శ్రీశ్రీశ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం వైభవంగా సాగింది. వేద పండితులు గురుమంచి చంద్రశేఖర్, శ్రీ పవన్‌ద్వివేది ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించగా, గ్రామస్తులతో పాటు చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. ఉదయం నుంచి శ్రీ మహాగణపతిపూజ, కర్మణఃపుణ్యాహవచనం, ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం స్వామివారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వీడీసీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

స్వామి వారికి అక్షింతలు వేస్తున్న భక్తులు

నీటి ఎద్దడిని నివారించాలి

పెంబి : మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

పెంబి, మార్చి 5 : గ్రామాల్లో తాగునీటి ఎద్దడిని నివారించాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. పెంబి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ భూక్యా కవిత అధ్యక్షతన మంగళవారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల అధికారులు చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. మారుముల గిరిజన గ్రామాల్లో అటవీ శాఖ అధికారులు సీసీరోడ్డు, ఇతర అభివృద్ధి పనులు అడ్డుకోవడం సరికాదని ఎమ్మెల్యే అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. అంతకుముందు వేణునగర్‌లో రూ.12 లక్షలతో నిర్మించిన కొలాం గిరిజన కమ్యూనిటీ భవనం, జంగన్‌గూడలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఎంపీడీవో రమాకాంత్, తహసీల్దార్ లక్ష్మణ్, ఎంపీవో రత్నాకర్ రావు, వైస్ ఎంపీపీ గంగారెడ్డి, ఎంపీటీసీ రామారావు, స్వప్నిల్ రెడ్డి, తులాల శంకర్, స్వామి, భూమేశ్, నరేందర్ పాల్గొన్నారు.

విద్యాప్రమాణాలు పెంచాలి..

నిర్మల్ టౌన్, మార్చి 5 : జిల్లాలో విద్యాప్రమాణాలు పెంచాలని ఎమ్మెల్యే బొజ్జు అన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలో మంగళవారం గిరిజన ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన శాఖ అధికారి అంబాజీనాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘం నాయకులు రాజేశ్‌నాయక్ పాల్గొన్నారు.

'ఆరోగ్య మహిళ' నిర్వహించాలి

కుంటాల, మార్చి 5 : ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రతీ వారం 2 రోజులు నిర్వహించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో ఇద్రిస్ అన్నారు. కుంటాల పీహెచ్‌సీని మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ మంగళ, గురువారాల్లో ఆరోగ్య మహిళ కార్యక్రమం నిర్వహించి, ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలని మెడికల్ ఆఫీసర్‌లకు సూచించారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన ఈ కార్యక్రమంలో జీవన శైలి వ్యాధులైన రొమ్ము క్యాన్సర్, థైరాయిడ్ పరీక్ష, మూత్ర కోశ ఇన్ఫెక్షన్స్, హార్మోన్ రీప్లేస్‌మెంట్ థెరపీ, సంతాన సమస్యలు, సర్వైకల్ ఓరల్, సెక్స్ సంబంధిత, అంటు వ్యాధులు, మధుమేహం, బీపీ పరీక్షలు చేసి, శాంపిళ్లను ల్యాబ్‌కు పంపిస్తారని తెలిపారు. మెడికల్ ఆఫీసర్ శృతి రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఐలకు స్థాన చలనం

సోన్, మార్చి 5 : జిల్లాలో వివిధ పోలీస్‌స్టేషన్ల ఎస్ఐలను బదిలీ చేస్తూ ఎస్పీ జానకీ షర్మిల మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. సారంగాపూర్ ఎస్ఐ కృష్ణసాగర్‌రెడ్డిని కడెంకు.., నిర్మల్ రూరల్ ఎస్ఐ చంద్రమోహన్‌ను సారంగాపూర్‌కు.., కడెం ఎస్ఐ కే రాజును లక్ష్మణచాందకు.., లోకేశ్వరం ఎస్ఐ శంకర్‌ను పెంబికి.., కుంటాల ఎస్ఐ హన్మండ్లను నర్సాపూర్(జీ)కి.., నర్సాపూర్ (జీ) ఎస్ఐ రవీందర్‌ను కుభీర్‌కు.., కుభీర్ ఎస్ఐ సందీప్‌ను మామడకు.., లోకేశ్వరం ఎస్ఐ సాయికుమార్‌ను నిర్మల్ రూరల్‌కు.., ఖానాపూర్ ఎస్ఐ లింబాద్రిని భైంసా రూరల్‌కు.., భైంసా రూరల్ ఎస్ఐ శ్రీకాంత్‌ను ఖానాపూర్‌కు.., సీసీఎస్ నిర్మల్‌లో పని చేస్తున్న సీ అశోక్‌ను నిర్మల్ టౌన్‌కు బదిలీ చేస్తున్నట్లు వెల్లడించారు. వీరంతా తక్షణమే విధుల్లో చేరాలని ఉత్తర్వులో పేర్కొన్నారు.

పీఆర్సీ కమిటీ చైర్మన్‌కు వినతి

నిర్మల్ టౌన్, మార్చి 5 : తెలంగాణ ఆయుష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు పీఆర్సీని అమలు చేయాలని కమిటీ చైర్మన్ శివకుమార్‌కు వినతిపత్రం అందించినట్లు జిల్లా ఆయుష్ ఉద్యోగి నర్సారెడ్డి తెలిపారు. ఉద్యోగుల సమస్యలు, ఆర్థిక స్థితిగతులను మంగళవారం హైదరాబాద్‌లోని శాఖ కార్యాలయంలో ఆయనకు వివరించినట్లు పేర్కొన్నారు. పీఆర్సీని ప్రకటించాలని కోరుతూ విన్నవించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓదేలు, ఉత్తరయ్య, కిరణ్‌కుమార్, నర్సారెడ్డి, బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో మస్కాపూర్ విద్యార్థుల ప్రతిభ

ఖానాపూర్ రూరల్, మార్చి 5 : జపాన్ కరాటే అసోసియేషన్ (ఐకా) ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీల్లో ఖానాపూర్ మండలం మస్కాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటారు. విజయం సాధించిన విద్యార్థులు (7వ తరగతి) పడాల దిక్షీత, డీ విజయ్‌కుమార్‌ను మంగళవారం పాఠశాలలో సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పుప్పాల స్వప్న, ప్రధానోపాధ్యాయుడు నరేందర్, ఉపాధ్యాయులు నరేందర్ రావు, తొంటి శంకర్, కుర్ర శేఖర్, జాడీ శ్రీనివాస్, వెన్నం అజయ్, కందూరి శ్రీనివాస్, మారుతి, గంగాధ